జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో
కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

గురువారం | 4-6-2026 | శ్రీకాకుళం | సంపుటి: 3 సంచిక: 692 పేజీలు: 4 వెల : రూ.7

# చదువు కొనే.. కాలం!




*** భారమౌవుతున్న కార్పొరేట్ చదువులు * మరో పక్క స్కూళ్లలో ఫీజుల మోత * పెరిగిన బ్యాగులు, పుస్తకాల ధరలు * పుస్తకాలు పాఠశాలలోనే కొనాలంటూ నిబంధన * తల్లిదండ్రులపై వేలల్లో అదనపు భారం * మధ్యతరగతి కుటుంబాల్లో గుబులు * వ్యాపార కేంద్రాలుగా ప్రైవేట్ విద్యా కేంద్రాలు**




**శ్రీకాకుళం, జూన్ 3 (వార్త):**
తల్లిదండ్రుల ఆశ, ఆశయాలే.. కార్పొరేట్ విద్యాసంస్థలకు పెట్టుబడి... పిల్లల భవిష్యత్ కోసం తల్లిదండ్రులు పడే తపన.. వారికి కాసులు కురిపిస్తోంది. తల్లిదండ్రుల బలహీనతలపై కార్పొరేటు, ప్రైవేటు పాఠశాలలు ప్రతి ఏటా వ్యాపారం చేస్తున్నాయి. కార్పొరేట్ ముసుగులో కోట్లు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మారుస్తున్నాయి. నియంత్రించాల్సిన విద్యాశాఖ చోద్యం చూస్తోంది. వేసవి సెలవుల అనంతరం జూన్ రెండో వారంలో పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. అదే సమయంలో మధ్యతరగతి తల్లిదండ్రులు ఖర్చులకు భయపడాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ నేపథ్యంలో అడ్మిషన్ ఫీజు, బిల్డింగ్ ఫీజు, కంప్యూటర్ ల్యాబ్, ట్యూషన్, స్పోర్ట్స్, స్పెషల్ డేస్, కమ్యూనికేషన్ ప్రోగ్రాం ఫీజులంటూ ఇప్పటికే వేలాది రూపాయలు వసూలు చేస్తున్న యాజమాన్యాలు మళ్లీ పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాం, షూ, టీ షర్ట్ అంటూ అందినకాడికి దోచుకుంటున్నాయి. గతంలో విద్యార్థులకు కావలసినపుస్తకాలు తమకిష్టమొచ్చిన చోట కొనుక్కునేవారు. అయితే ఇప్పుడు పాఠశాలల పంథా మారింది. పెన్సిల్ దగ్గర నుంచి పుస్తకాల వరకు,బెల్టు, టై, షూస్, యూనిఫాం అన్నీ ఆయా స్కూళ్లలోనే కొనాలి. దీంతో ఒక్కో విద్యార్థికి సుమారు రూ.10వేలకు పైనే ఖర్చు కళ్ల ముందు కనిపిస్తోంది. ఇక ఏటా పెరుగుతున్న ఫీజులతో అదనంగా మరోరూ.20వేలు కట్టాల్సి వస్తోంది. ఒకవైపు ఆర్థికభారం. మరోవైపు పిల్లలభవిష్యత్ కోసం మౌనంగానే ముందడుగు వేస్తున్నారు. విద్యాసంవత్సరం ఆరంభంలో జూన్ మాసంలో లక్షలాది రూపాయలకుపైనే ఖర్చు చేయాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు.

## ప్రైవేటు పాఠశాలల ఇష్టారాజ్యం

ప్రభుత్వనిబంధనల ప్రకారం గుర్తింపు పొందిన పాఠశాలల్లో ప్రభుత్వ పాఠ్యపుస్తకాల్లోని పాఠ్యాంశాలను మాత్రమే బోధించాలి. దీనికి సంబంధించి వారి విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఎంఇఒ కార్యాలయం ద్వారా పాఠ్యపుస్తకాలు తెప్పించుకోవాలి. ఆ రేట్లకేవి ద్యార్థులకు పుస్తకాలను ఇవ్వాలి. నోటు పుస్తకాలు విద్యార్థుల అవసరాన్ని బట్టి తల్లిదండ్రులు సమకూర్చుకోవాల్సి ఉంటుంది. అయితే పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు విక్రయాల్లో ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అడ్డగోలుగా డబ్బులు వసూలు చేసి వ్యాపారంచేస్తున్నాయి. పుస్తకాల కొనుగోలు ధరల కంటే రెట్టింపు వసూలు చేస్తున్నా విద్యాశాఖ అధికారులు మాత్రం నోరు మెదపడం లేదు. నిబంధలకు విరుద్ధంగా యూనిఫాం, టై, బెల్టు, బ్యాడ్జీ, షూ ఇలా అన్నీ తమదగ్గరే కొనుగోలు చేసి తీరాల్సిందేనంటూ ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు హుకుం జారీ చేస్తున్నాయి. దీంతో తప్పక అడిగిన డబ్బులు చెల్లించి షాపుల్లో మాదిరిగా ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులు వాటిని కొనుగోలు చేస్తున్నారు. మౌలిక వసతుల లేమి విద్యార్థులకు సరిపడా ఆటస్థలాలు లేవు. తరగతిగదుల కొరత ఉంది. అయినప్పటికీ, అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదు. ఇలా అరకొర వసతులతో పాఠశాలలు నిర్వహిస్తున్నా, ఫీజుల వసూళ్లలో మాత్రం పోటీపడి మరి వసూలుచేస్తున్నారు. ఇది చాలదన్నట్లు పుస్తకాల దోపిడీ అదనంగా ఉంటోంది. ప్రభుత్వ ధరల ప్రకారం ఒకటోతరగతి నుంచి పదో తరగతి వరకు పాఠ్య పుస్తకాల ధరలు రూ.580 నుంచి 900 వరకు ఉన్నాయి. వీటికితోడు అదనంగా నోటు పుస్తకాలు కొనుగోలు చేయాల్సిఉంది. పెద్ద తరగతులకు నోటు పుస్తకాల ఖర్చు కాస్తఎక్కువగా ఉంటుందనుకున్నా గరిష్టంగా రూ.1500 మించి ఉండదు. అన్నీ కలిపి పదో తరగతికి కూడా రూ.2 వేలతో పుస్తకాల ఖర్చు సరిపోవాల్సి ఉంది. అయితే ప్రయివేటు పాఠశాలలు ఇష్టానుసారంగా పుస్తకాల ధరల మోత మోగిస్తున్నాయి. ఎల్‌కేజీ, యుకెజి తరగతులకే రూ.3వేలకు పైగా వసూలు చేస్తున్నాయి. పెద్ద తరగతులకు రూ.5వేల నుంచి రూ.12వేల వరకు వసూలు చేస్తున్నాయి. ఇంతజరుగుతున్నా సంబంధిత అధికారులు ఆ వైపు కన్నెత్తిచూడడం లేదు. తమ పిల్లల్ని ఎక్కడ వేధిస్తారోననే భయంతో తల్లిదండ్రులూ ప్రశ్నించడం మానేశారు. నోరెళ్లబెడుతున్న తల్లితండ్రులు సామాన్య కుటుంబాల వారు జూన్ వస్తుందంటేనే భయపడిపోతున్నారు. అమ్మో.. అంటూ నోరెళ్లబెడుతున్నారు. నెలరోజుల వేసవి సెలవుల్లోఆటపాటలతో ఆనందంగా గడిపిన విద్యార్థులుపుస్తకాలతో కుస్తీ పట్టేందుకు సిద్ధమవుతుండగా, వారితల్లిదండ్రులు మాత్రం ఆర్థిక ఇబ్బందులనుఅధిగమించేది ఎలా అని ఆలోచన చేస్తున్నారు. అడ్మిషన్ నుంచి పిల్లలు తరగతి గదిలో అడుగుపెట్టేంత వరకు వారికి లెక్కల పరీక్షే. ఖర్చులమోతే. జూన్ నెల అనగానే పేద, మధ్యతరగతి కుటుంబాల్లో ఖర్చుల దడ పుడుతోంది. ఏటికేడు పెరుగుతున్న స్కూలు, కాలేజీ ఫీజులు, అందుకయ్యే ఇతర వ్యయం తలచుకుంటేనే గుండెగుభేల్ మంటోంది. జూన్ నెలలో విద్యా సంస్థల పున:ప్రారంభంతో ఖర్చు తడిసి మోపెడవుతోంది. దీంతో నెలవారీ జీతాలపైనే ఆధారపడి కుటుంబాలు నెట్టుకొచ్చే మధ్యతరగతి వారు లెక్కలతో మల్లగుల్లాల ఎపడుతున్నారు. ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు ఫీజులు, పుస్తకాలు, బస్సు చార్జీలు, యూనిఫాంలు, యాప్ల రూపంలో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి భారీగా వసూళ్లకు దిగడంతో వారు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ప్రభుత్వ నిబంధనలు అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని పలువురు తల్లిదండ్రులు కోరుతున్నారు.





*** ఎంఎల్‌పురం సమీపంలో వంశధారలో నిబంధనలకు విరుద్ధంగా తోడేస్తున్న ఇసుక * ఇక్కడ ఇసుక ర్యాంపు.. అనధికారికం * నిత్యం వందలాది వాహనాల్లో తరలింపు * అధికార పార్టీ నేతల అండదండలు * దీంతో అటుగా కన్నెత్తి చూడని అధికారులు * మా పంట భూములు నాశనం అవుతున్నాయంటున్న ఎంఎల్‌పురం గ్రామస్థులు * ఇసుక రీచ్ వద్ద గ్రామస్థుల నిరసన**

# ఇసుక దొంగలు

**శ్రీకాకుళం, జూన్ 3 (వార్త):**
హిరమండలం మండలం ఎంఎల్‌పురం సమీపాన వంశధారలో అనధికారికంగా ఇసుక రీచ్ నుంచి అక్రమంగా ఇసుకను దోచేస్తున్నారు. ఇసుక ర్యాంప్‌లో రాత్రి,పగలు అనే తేడా లేకుండా ప్రొక్లయినర్లతో తోడేస్తూ ఇసుకను భారీ వాహనాలతో తరలించేస్తున్నారు. అధికార పార్టీకి చెందిన కొందరు నేతల అండదండలతోనే ఈ దందా సాగుతోందన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తోంది. అధికారులు అటుగా వెళ్లొద్దు అనే ఆదేశాలు ఉండడంతో వారు కూడా మా కెందుకులే అన్న రీతిలో ఉన్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అలాగే పలు శాఖల అధికారులకు సైతం ప్రతినెలా మామూళ్లు వెళుతున్నాయన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. కాగా, మంగళవారం ఎంఎల్‌పురం గ్రామస్థులు.. ఒకడుగు ముందుకువేసి ఇసుక రీచ్ వద్ద ధర్నా కూడా చేశారు. ఇసుక తరలిస్తున్న వాహనాలను సైతం అడ్డుకున్నారు. ఇసుక తవ్వకాలతో పాటు తరలింపును ఆపాలంటూ నినాదాలు చేశారు. వంశధార నదికి వరదలు సంభవించినట్లయితే మా పంట భూముల్లోకి వరద నీరు చేరే ప్రమాదం ఉందన్నారు. నదిలో చాలా లోతుగా నిబంధనలకు వ్యతిరేకంగా యంత్రాలతో తవ్వకాలు చేస్తున్నారన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధుల పేర్లు చెప్పి ఇసుక తోడేస్తున్నారని, ఎవరైనా అడ్డుకుంటే నిర్వాహకులు బెదిరింపులకు పాల్పడుతున్నారని వాపోయారు. ఈ అనధికారిక ఇసుక ర్యాంప్ వల్ల తమ పంట పొలాలు నాశనమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. ఇసుకను భారీ వాహనాలతో తరలించే సమయంలో నవతల - శ్రీముఖలింగం రహదారిలో ఇసుక పడుతోంది. బీటీ రోడ్డా.. ఇసుక రోడుగా మారింది. దీనివల్ల వాహనచోదకులు జారిపడి ప్రమాదాలకు గురవుతున్నారన్నారు.

ఇసుక తరలింపులో సూత్రధారులు ఎవరు? పాత్రధారులు ఎవరు? వెనుక ఉండి నడిపిస్తున్నది ఎవరు? ఎవరెవరు దీనిలో భాగస్వాములు.. ఏ నేత అండ చూసుకొని ఇసుక తోడేళ్లు పేట్రేగిపోతున్నారు.. గ్రామస్థులను భయపెడుతోంది ఎవరు.. అన్న సమగ్ర కథనం త్వరలో 'జాతీయ వార్త'లో..

## లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్‌గా రమణ సాహూ

### - నరసన్నపేటకు దక్కిన గౌరవంపై హర్షం

**నరసన్నపేట, జూన్ 3 (వార్త):** ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్‌గా నరసన్నపేటకు చెందిన రమణ సాహూను నియమిస్తూ సంబంధిత శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు బుధవారం అధికారిక సమాచారం అందినట్లు రమణ సాహూ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో నరసన్నపేట లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా, అనంతరం జోనల్ చైర్‌పర్సన్‌గా సేవలు అందించిన అనుభవం తనకు ఎంతో ఉపయోగపడిందన్నారు. సేవా కార్యక్రమాల నిర్వహణలో సభ్యుల సహకారంతో అనేక కార్యక్రమాలు విజయవంతంగా చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం రీజియన్ చైర్మన్ బాధ్యతలు అప్పగించడం పట్ల ఆనందం వ్యక్తం చేసిన రమణ సాహూ, ఈ పదవితో మరింత బాధ్యత పెరిగిందన్నారు. సమాజ సేవే లక్ష్యంగా ఆరోగ్యం, విద్య, పేదల సంక్షేమం వంటి రంగాల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సంస్థ ప్రతిష్ఠను మరింత పెంచేందుకు కృషి చేస్తానని తెలిపారు.

లయన్స్ క్లబ్ ద్వారా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. సేవా కార్యక్రమాల్లో యువతను కూడా భాగస్వాములను చేయాలని ఆకాంక్షించారు. రమణ సాహూకు రీజియన్ చైర్మన్ పదవి రావడం పట్ల లయన్స్ క్లబ్ సభ్యులు, స్థానిక ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



## మట్టి అక్రమ తవ్వకాలపై రెవెన్యూ అధికారుల దాడులు



**మందస, జూన్ 3(వార్త):** మందసలో సాగుతున్న మట్టి అక్రమ రవాణాపై రెవెన్యూ అధికారులు దాడులు నిర్వహించారు. మందస శివార్లోని గోపాలసాగరంలో జరుగుతున్న మట్టి తవ్వకాలపై మండల రెవెన్యూ ఇన్ స్పెక్టర్ ఇందిర, సిబ్బందితో దాడులు చేశారు. మేజర్ పంచాయితీ మందసలో గల గోపాలసాగరం లో అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు జరుగుతున్నట్లు అందిన ఫిర్యాదు మేరకు ఎంఆర్ఐ ఇందిర ఆధ్వర్యంలో దాడులు చేసి, వాహనాలను సీజ్ చేశారు. ఒక జేసీబీ, ట్రాక్టర్ ను పట్టుకున్నామని అధికారులు తెలిపారు. పట్టుబడిన వాహనాలను మందస తహసీల్దార్ కార్యాలయానికి తరలించామని పేర్కొన్నాం

## మాధవరావుకు ఎంపీపీ దాసు పరామర్శ



**సోంపేట, జూన్ 3(వార్త):** జగతి కేశపురంలో వైసీపీ అభిమాని బాక మాధవరావు కుటుంబాన్ని ఎంపీపీ డాక్టర్ నిమ్మాన దాసు.. బుధవారం పరామర్శించారు. ఆయన తల్లి గంగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట వైసీపీ నేతలు సిలగాన భాస్కర రావు, బేసి శ్యాంసుందర్, రౌతు విశ్వనాథం తదితరులు ఉన్నారు.

## తాళ్లభద్రకు నేడు విద్యుత్ అంతరాయం

**సోంపేట, జూన్ 3(వార్త):** హరిపురం సబ్ స్టేషన్ పరిధిలో గల తాళ్లభద్ర గ్రామానికి విద్యుత్ అంతరాయం ఉంటుందని పలాస ఏపీ ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.యజ్ఞేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. హరిపురం సబ్ స్టేషన్ పరిధిలో అంబుగాం ఫీడర్లో పోల్స్ మార్పిడి పనుల నేపథ్యంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

## మామిడి కుటుంబానికి నీలకంఠం పరామర్శ



**మందస, జూన్ 3(వార్త):** మందస మండలంలోని బహడపల్లి గ్రామానికి చెందిన మామిడి భాస్కరరావు ఇటీవల మరణించారు. భాస్కరరావు కుటుంబాన్ని అగ్నికుల క్షత్రియ జిల్లా నాయకుడు జుత్తు నీలకంఠం బుధవారం పరామర్శించారు. న్యూఢిల్లీలోని అగ్రికల్చర్ సెంట్రల్ ఆఫీసులో సైంటిస్ట్ గా, డైరెక్టర్ గా భాస్కరరావు సేవలు అందించారు. భాస్కరరావు తండ్రి మామిడి మాకయ్య వీఆర్వోగా పని చేసి, మరణించారు. ఓదార్పు కార్యక్రమంలో భాగంగా భాస్కరరావు కుటుంబాన్ని నీలకంఠం పరామర్శించి, సంతాపం తెలిపారు. కార్యక్రమంలో గ్రామపెద్ద మాజీ వీఆర్ఓ మామిడి మాధవరావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు మామిడి కృష్ణారావు, పెద్దలు చిత్త గున్నయ్య, పులారి పాపారావు, కరగాన వాసు, మాజీ ఎంపీటీసీ మురపాల నారాయణరావు, కుటుంబ సభ్యులు శివ, శ్రీనివాస్, కృష్ణ భగవాన్ తదితరులు ఉన్నారు.

## వైసీపీ అసత్య ప్రచారాలు మానుకోవాలి

### - విమర్శలు చేస్తే సహించేది లేదు - టీడీపీ నేతలు

**ఇచ్ఛాపురం, జూన్ 3 (వార్త):** గడిచిన 5 ఏళ్లలో రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేసిన వైసీపీ పార్టీ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలని పార్టీలకు అతీతంగా పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఎమ్మెల్యే బెందాళం అశోక్ పై విమర్శలు చేస్తే ఊరుకొనేదే లేదని ఖబడ్దార్ అని రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ కొండా శంకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు లోపింటి పద్మనాభం, పీఏసీఎస్ అధ్యక్షులు పెదిని బాజ్జీ హెచ్చరిం చారు. బుదవారం పీఏసీఎస్ కార్యాలయంలో విలేఖర్ల సమాశంలో మాట్లాడుతూ మశాఖపురం పంచాయితీలో గత వైసీపీ అధికారంలో ఉన్నపుడు అనర్హులైన 5 గురు పెన్షన్లు తీసుకొనేవారని,వారికి పెన్షన్లు తొలగించాలని ఎమ్మెల్యేకు పిర్యాదు చేయటం జరిగిందని స్పందించిన ఎమ్మెల్యే పంచాయితీకి వెల్లి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అప్పటి ఎంపీడీఓ రామారావుకు ఆదేశించారని. ఎంపీడీఓ తాహాశీల్దార్ వెంకటరావుకు సమాచారం ఇవ్వటంతో క్షేత్రస్థాయిలో విచారించి సర్వేలో అనర్హులని గుర్తించి పెన్షన్లు నిలిపి వేయటం జరిగిందని పార్టీ వైస్ ప్రెసిడెంట్ మాదవరావు తెలిపారు. ఒడిసాకు చెందిన ముగ్గురుతోపాటు మశాఖపురం గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలు భర్తలు ఉంటుంటుండగా ఒంటరి మహిళలను చెప్పి ఒంటరి మహిళలు పెన్షన్లు తీసుకోవటం జరిగిందని. వాటిని గుర్తించి పిర్యాదు చేయటం జరిగిందన్నారు. అయితే పెన్షన్లు నిలిపి వేయటంతో పెన్షన్లు తీసుకుంటున్న అనర్హులు కోర్టుకు వెళ్లారని కోర్టు వారికి అనుకూలంగా తీర్పు ఇచ్చి అర్హులని గుర్తిం చారని అన్నారు. కోర్టు తీర్పును గౌరవిస్తున్నామని కాని తమకు కొన్ని అపోహలు ఉన్నాయని. పూర్తి ఆధారాలతో కోర్టుకు అపీలకు వెల్తామని టీడీపీ నాయకులు అన్నారు.ఈ సమావేశంలో మెరుగు సూర్యనారాయణ రెడ్డి, దక్కత కామేశ్వర రావు,బొరుభద్ర లోహిదాస్ బోర రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# వెన్నుపోటుకు రెండేళ్లు

### -టఅరాచక పాలనలో కూటమి ప్రభుత్వం

### వైసీపీ పట్టణ అధ్యక్షుడు గోపి

**పలాస, జూన్ 3 (వార్త):** చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల అరాచక పాలనకు నిరసనగా వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కాశీబుగ్గ శ్రీనివాస లాడ్జి జంక్షన్ వద్ద వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పలాస-కాశీబుగ్గ పట్టణ అధ్యక్షులు శిష్టు గోపి నేతృతంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పలాస-కాశీబుగ్గ పట్టణ కమిటీ, పలాస మండల కమిటీ వారిచే మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. చంద్రబాబు, కూటమి నాయకులు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చకుండా ప్రజలకు మోసం చేయడమే కాకుండా హామీలు అమలు గూర్చి ప్రజాస్వామ్యయుతంగా ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులు, పాత్రికేయులు పైన, ప్రజలు పైన అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో సంపద సృష్టించి ప్రజలకు పంచుతామని చెప్పిన చంద్రబాబు, కూటమి నాయకులు, ఎన్నికల అనంతరం ఇబ్బడిముబ్బడిగా (రెండేళ్ల కాలంలో సుమారు 3.5 లక్షల కోట్లు) అప్పులు చేస్తూ రాష్ట్రాన్ని దివాళా తీసే పరిస్థితులు కల్పిస్తున్నారని వారు మండిపడ్డారు. చంద్రబాబు కూటమి రెండేళ్ల అరాచక పాలన చూస్తే విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు కొత్త పింఛన్లు మంజూరు చేయడం లేదని, ఆరోగ్యశ్రీ సేవలు సకాలంలో అందక పేద ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు అందక, పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించక, క్రాఫ్ ఇన్సూరెన్సన్ లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలో నిత్యావసర సరుకులు ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో సామాన్య ప్రజలు పెరిగిన ధరలను తట్టుకోలేక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో పెట్రోల్, డీజల్, గ్యాస్ ధరలు తగ్గిస్తాం అని చెప్పిన చంద్రబాబు ప్రస్తుతం దేశంలోనే అత్యధికంగా రేట్లు పెంచి సామాన్య ప్రజల నడ్డివిరిశారని, ఎన్నికల సమయంలో ఉద్యోగాలు కల్పిస్తామని, లేని యడల నిరుద్యోగులకు 3000వేలు నిరుద్యోగభృతి కల్పిస్తామని కళ్ళబొల్లి మాటలు చెప్పిన చంద్రబాబు నేడు నిరుద్యోగులకు తీవ్రమైన నష్టం కలిగించారని మండిపడ్డారు. లేబర్ కోడ్లు రద్దు చేసి, పని గంటలు పెంచేసి కార్మికులకు తీవ్రమైన నష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కూటమి నాయకులు సహజవనరులు దోపిడీ చేస్తూ పర్యావరణకు తీవ్రమైన నష్టం చేకూరుస్తున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా మద్యం సిండికేట్లును ప్రోత్సహించి బెల్టుషాపులు తెరిచి అధిక ధరలకు మద్యం అమ్ముతూ మందుబాబుల జోబులకు చిల్లు పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలా చంద్రబాబు కూటమి పాలన విశ్లేషణ చేస్తే చంద్రబాబు, అన్నీ వర్గాల ప్రజలను మోసం చేస్తూ అన్నింటా వైఫల్యం చెందారని మండిపడ్డారు. వెన్నుపోటు రెండేళ్ల నిరసన కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నానని వైసీపీ పట్టణ అధ్యక్షులు శిష్టు గోపి పిలుపునిచ్చారు.



# క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్



### - ముగిసిన స్కేటింగ్ వేసవి తరగతులు

**పలాస, జూన్ 3 (వార్త):** క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్తు వస్తుందని పలాస మున్సిపల్ కమిషనర్ ఐ శ్రీనివాసులు అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన చిన్నరు లకు సమ్మర్ కోచింగ్ క్యాంప్ లో భాగం పలాసలో నిర్వహించిన స్కేటింగ్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ శుక్రవారంతో ముగుస్తుందని స్కేటింగ్ కోచ్ గోపాల కృష్ణ వెల్లడించారు. ఈ సందర్భంగా పలాస మున్సిపల్ కమిషనర్ ఇ.శ్రీనివాసులు పాల్గొని స్కేటింగ్ క్రీడ కారులుకు జిల్లా స్థాయి స్కేటింగ్ పోటీలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ క్రీడలకు మంచి అవకాశాలు వున్నాయని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏ రంగంలో అయినా విజయాలు సాధిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని తెలిపారు. క్రీడల్లో గెలుపోవటం సహజమని, ఓటమి గెలుపు నాంది కావాలి తప్పితే ఓటమి చూసి వెనుకంజ వేయకూడదని క్రీడాకారులను సూచించారు. రోలర్ స్పోర్ట్స్ జిల్లా కార్యదర్శి బి.చంద్రావతి మాట్లాడుతూ ఈలాంటి క్యాంప్ ల వలన మారు ముల గ్రామాల్లో ఉన్న క్రీడా కారులకు మంచి అవకాశమని, ఇక ముందు కూడ ప్రతీ రోజు సాధన చేయాలని, దానితో బావిషతులో మంచి స్కేటింగ్ క్రీడాకారులుగా ఎదగవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పూండిలో ఘనంగా ఉచిత మెగా వైద్య శిబిరం

### - ప్రజల నుంచి విశేష స్పందన



**పలాస, జూన్ 3(వార్త):** పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆధ్వర్యంలో పూండి గ్రామంలో మదర్ థెరిస్సా సేవా సంస్థ ఆధ్వర్యంలో గ్రేట్ ఈస్టర్న్ మెడికల్ స్కూల్ ఒ హాస్పిటల్, శ్రీకాకుళం సహకారంతో గురువారం భారీ ఉచిత మెగా వైద్య శిబిరం రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్, మదర్ థెరిస్సా సేవాసంస్థ అధ్యక్షులు పుచ్చ ఈశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి సేవా సంస్థ ఉపాధ్యక్షులు కర్ని రమణ ఘనంగా ప్రారంభించారు . గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. పూండి బస్టాండ్ డి.హెచ్.ఆర్ కాంప్లెక్స్ దగ్గర నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో వందలాది మంది ప్రజలు పాల్గొని ఉచిత వైద్య సేవలను పొందారు. క్యాన్సర్, గుండె, కిడ్నీ సంబంధిత వ్యాధులకు ప్రత్యేక వైద్య నిపుణులచే పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా రక్త పరీక్షలు, ఎక్స్‌రేలు, స్కానింగ్, 2డి వఏష్ట్రశీ,మెమోగ్రాఫీ, పరీక్షలు సైతం ఉచితంగా నిర్వహించారు. వైద్య నిపుణులు ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడం ఎంతో అవసరమని సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి 4 ప్రతినిధి శ్రీను,కో-ఆప్షన్ సభ్యులు విఘ్నేష్, శంకర్, వేణుగోపాల్, శివ టీడీపీ సీనియర్ నాయకులు మోహనరావు, నారాయణ, చంద్రయ్య, నిహాల్ కృష్ణార్జున యూత్,గ్రామ పెద్దలు, మహిళలు, యువత, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మదర్ థెరిస్సా సేవా సంస్థ అధ్యక్షులు పుచ్చ ఈశ్వరరావు గారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే తమకు ముఖ్యమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఉపాధ్యక్షులు కర్ని రమణ గారు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో నిర్వహించిన ఈ ఉచిత మెగా వైద్య శిబిరం గ్రామ ప్రజల ప్రశంసలు అందుకుంది.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# శ్రీకాటమ్మ తల్లి సంబరాలకు దువ్వాడ శ్రీధర్ రూ.5 వేల విరాళం

**పలాస, జూన్ 3 (వార్త):** పలాస ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జూన్ 7, ఆదివారం నిర్వహించనున్న శ్రీ కాటమ్మ తల్లి సంబరాల సందర్భంగా జరిగే దైవ కార్యక్రమానికి దువ్వాడ శ్రీధర్ బాబా రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. శుక్రవారం ఆటో యూనియన్ సభ్యులను కలిసిన శ్రీధర్ బాబా విరాళం అందజేసి మాట్లాడారు. "శ్రీ కాటమ్మ తల్లి సంబరాలు ఘనంగా జరగాలని, అమ్మవారి ఆశీస్సులు పలాస ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నాను. సమాజంలో ఐక్యత, శాంతి, సౌభ్రాతృత్వం పెంపొందించే ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు విజయవంతం కావాలి" అని ఆయన ఆకాంక్షించారు. ఆదివారం జరిగే సంబరాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అన్నదానం నిర్వహించనున్నట్లు యూనియన్ ప్రతినిధులు తెలిపారు. విరాళం అందించిన శ్రీధర్ బాబాకు యూనియన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# ఎమ్మెల్యే శిరీష చొరవతోనే సాగునీటి కాలువ పనులు

## - ప్రతీ చేనుకు నీరు-ప్రతీ చేతికి పని ప్రభుత్వ ధ్యేయం

**మందస, జూన్ 3(వార్త):** పలాస శాసనసభ్యురాలు గౌతు శిరీషా చొరవతోనే సాగునీటి కాలువ పనులు జరుగుతున్నాయని క్లస్టర్ కో-ఇంచార్జ్ బేసి ఈశ్వరరావు అన్నారు. మందస మండలంలోని సిరిపురం టన్నెల్ వద్ద కాలువ పూడిక తీత పనులను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ చేనుకు నీరు-ప్రతీ చేతికి





పని ప్రభుత్వ ధ్యేయం అన్నారు. మందస మండలంలో కోటి రూపాయలతో సాగునీటి కాలువల పూడికతీత పనులు జరుగుతున్నాయన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, ఆదర్శ ప్రజా నాయకుడు సర్దార్ గౌతు లచ్చన్న ఉద్యమ స్ఫూర్తితో.. తండ్రి గౌతు శ్యామసుందర శివాజీ ఆశయ సాధనతో.. ప్రజాసేవే పరమావధిగా నిరంతరం ప్రజలతో మమేకమవుతూ ఎంఎల్ఏ శిరీషా పలాస నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. నిరంతరం ప్రజల పక్షపాతిగా నిలుస్తూ, వారి కష్టసుఖాల్లో భాగస్వామి అవుతున్న ఎంఎల్ పలాస నియోజకవర్గ రైతాంగ సంక్షేమం కోసం మరో కీలక అడుగు వేశారన్నారు. రైతు ఆనందమే లోకానందం అనే ఉన్నతమైన సంకల్పంతో, ప్రతీ చేనుకు నీరు-ప్రతీ చేతికి పని అనే నినాదాన్ని సాకారం చేసేందుకు మందస మండలంలో సుమారు 32సాగునీటి కాలువల పూడికతీత పనుల కోసం ఒక కోటి రూపాయల నిధులను మంజూరు చేశారన్నారు. దీనిలో భాగంగా సిరిపురం మెయిన్ టన్నెల్ వద్ద కాలువ పూడికతీత పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కో-ఇంచార్జ్ బేసి ఈశ్వరరావుతో పాటు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, స్థానిక రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిరిపురం గ్రామ పంచాయతీ ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేశారు. నిరంతరం ప్రజల క్షేమం కోసం, గ్రామాల అభివృద్ధి కోసం శ్రమిస్తున్న శాసనసభ్యురాలు గౌతు శిరీష సిరిపురం పంచాయతీ అభివృద్ధికి ప్రత్యేకంగా సహకరిస్తున్నందుకు గ్రామ ప్రజలందరి తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కాలువల పూడికతీత పనుల ద్వారా రాబోయే రోజుల్లో సాగునీటి ఇబ్బందులు తొలగిపోతాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# అంగన్‌వాడీ పిలుస్తోందితో చిన్నారులకు మేలు

## - 20వరకు ఈ కార్యక్రమం నిర్వహణ
## - ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రామలక్ష్మి

**మందస, జూన్ 3(వార్త):** అంగన్ వాడీ పిలుస్తోంది, కిషోరి వికాసం కార్యక్రమాలతో చిన్నారులకు మేలు కలుగుతుందని, ఈ కార్యక్రమం జూన్ 20వరకు అంగన్ వాడీ పిలుస్తోంది జరుగుతుందని ఐసీడీఎస్ సూపర్ వైజర్ సీహెచ్.వి.రామలక్ష్మి అన్నారు. మందస మండలంలోని సిద్దిగాం, పింపిడియా, శ్రీరాంపురం అంగన్ వాడీ కేంద్రాల్లో జరిగిన అంగన్ వాడీ పిలుస్తోంది, కిషోరి వికాసం కార్యక్రమాలలో రామలక్ష్మి మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మేథోశక్తి పెరుగుతుందని, అంతేకాకుండా ప్రభుత్వం అందిస్తున్న పలు పథకాలు వర్తిస్తాయన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వశీ, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో చిన్న పిల్లల కోసం చేపట్టిన ఒక ప్రత్యేక కార్యక్రమం-పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. అంగన్ వాడీ ద్వారా పిల్లల శారీరక, మానసిక, మేధాశక్తి అభివృద్ధి గురించి అవగాహన దీని ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. మూడేళ్లు నిండిన చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్చడం, వారికి నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్యను అందించడమే లక్ష్యమన్నారు. పూర్వ ప్రాథమిక విద్యగా ఆటపాటలతో అక్షరాలు, పాటలు నేర్పించడం మరియు శారీరక, మానసిక వికాసానికి తోడ్పడటం జరుగుతుందన్నారు. పౌష్టికాహారంతో చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు ఆరోగ్యం చేకూరుతుందని, ఆరోగ్య పరీక్షలుతో పాటు టీకాలు వేయించడం, క్రమం తప్పకుండా ఆరోగ్య తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. అంగన్ వాడీ కేంద్రం ద్వారా పలు పథకాలు అందుతాయన్నారు. చిన్నారులను తప్పక అంగన్ వాడీ కేంద్రాలలో చేర్పించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంగన్ వాడీ కార్యకర్తలు, చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ సునీత పాల్గొన్నారు.




# వెన్నుపోటుకు రెండేళ్లు పోస్టర్ ఆవిష్కరణ




**ఇచ్ఛాపురం, జూన్ 3 (వార్త):** ఇచ్ఛాపురం నియోజకవర్గం కార్యాలయం లో నియోజకవర్గం సమన్వయకర్త సాడి శ్యాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో వెన్నుపోటుకు రెండేళ్ళు కార్యక్రమాల పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్యాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ 4 న ఇచ్ఛాపురం మండలం, పట్టణం వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు ఇచ్ఛాపురం మండల కేంద్రంలో, కవిటి, కంచిలి, సోంపేట మండల నాయకులు కార్యకర్తలు ఆయా మండల కేంద్రాలలో నిరసన కార్యక్రమంలో వైఎస్ఆర్ కూడలిలో గానీ అంబేద్కర్ కూడలిలో గానీ మానవహారం గా ఏర్పడి తెలుగుదేశం కూటమి ఇచ్చిన అబద్ధపు హామీల మేనిఫెస్టో, ఓటర్లను నమ్మించడానికి ఇచ్చిన మోసపు బాండ్ లను దగ్ధం చేసే కార్యక్రమం చేపట్టాలని అన్నారు. 8 లేదా 9 తేదీలో నియోజకవర్గం లోని తటస్థులైన మేధావులు, సాధారణ పౌరులు, మీడియా వారితో కలసి టౌన్ హాల్ సమావేశం కంచిలి కేంద్రం లో నిర్వహించాలని తెలిపారు. 12న ఇచ్ఛాపురం నియోజకవర్గం ప్రధాన కేంద్రం లో పార్టీ కార్యాలయం నుండి రాజశేఖరరెడ్డి విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించాలని కోరారు. ప్రజా వ్యతిరేకత కూడగట్టుకున్న కూటమి ప్రభుత్వం పై పెల్లుబుకుతున్న ప్రజా వ్యతిరేకత నిదర్శనం గా కార్యక్రమాలను విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ బీసీ విభాగం రాష్ట్ర కార్యదర్శి నర్తు నరేంద్ర యాదవ్, ఇచ్ఛాపురం, కంచిలి ఎంపీపీ లు బోర పుష్ప, పైల దేవదాసు రెడ్డి సోంపేట జడ్పీటీసీ తడక యశోద, శ్రీకాకుళం జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ఉలాల భారతీ దివ్య, ఇచ్ఛాపురం మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ పిలక రాజలక్ష్మి, కంచిలి జడ్పీటీసీ ప్రతినిధి ఇప్పిలి కృష్ణారావు, తడక జోగారావు, నియోజకవర్గం పోలింగ్ బూత్ ల కన్వీనర్ సాలిన గాంధీ మాజీ జడ్పీటీసీ దక్కత నూకయ్య రెడ్డి, సల్ల దేవరాజు, పిలక దేవరాజు, ఇచ్ఛాపురం మండలం, పట్టణ పార్టీ అధ్యక్షులు ఆశి కృష్ణారెడ్డి, నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు నర్తు ప్రేమ్ కుమార్, రాష్ట్ర చేనేత విభాగం కార్యదర్శి కొనపల సురేష్ మున్సిపల్ విభాగం అధ్యక్షులు కాళ్ళ సత్యం, ప్రత్తి అన్వేష్,అర్ టి ఐ విభాగం అధ్యక్షులు బదకల మోహన్ దాసు, ఇచ్ఛాపురం వైస్ ఎంపీపీ దువ్వ వివేకానంద రెడ్డి, బొండాడ మహేష్, పిలక విజయ్, దుక్క ధనలక్ష్మి, జిల్లా కార్యదర్శి ఆశి పురుషోత్తం రెడ్డి, పలికల జయరాం, బాకి లక్ష్మీనారాయణ, లోపింటి దీనబందు రెడ్డి, సోంపేట పట్టణ పార్టీ అధ్యక్షులు జక్కం రమేష్, దున్న గోవిందు, నీలాపు ఢిల్లీ, నీలాపు జగదీశ్, నీలాపు సారధి, దక్కత రఘు, కాళ్ళ మదన్, వడ్డీన తేజ, తిప్పన కృష్ణారెడ్డి, మడ్డు వెంకటరావు, సాడి జయరాం, కాళ్ళ దేవరాజు, గణప సింహాచలం, పిట్ట విశ్వనాథం, బాగ మోహన్ రావు, బుడ్డ కళ్యాణ్, జుత్తు కామేష్, బాలరాజు పలువురు యువకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్యకర్తలే పార్టీకి వెన్నెముక

## -స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి - వజ్జ బాబూరావు పిలుపు

**పలాస, జూన్ 3 (వార్త):** కార్యకర్తే అధినేత.. ప్రతి కార్యకర్త నాయకుడే" అనే భావనతో తెలుగుదేశం పార్టీ సంస్థాగత బలోపేతంపై దృష్టి సారిస్తున్నట్లు ఏపీటీపీసీ చైర్మన్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వజ్జ బాబూరావు పేర్కొన్నారు. బుధవారం పలాస పురపాలక సంఘం పరిధిలోని క్లస్టర్-2, యూనిట్-7లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని పార్టీ భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు. ప్రజా సమస్యలపై అవగాహన పెంచుకుంటూ, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని ఆయన పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త పార్టీకి ప్రతినిధిగా వ్యవహరిస్తూ ప్రజలతో నిరంతర సంబంధాలు కొనసాగించాలని సూచించారు. ఈ సమావేశంలో బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడం, ఎన్నికల వ్యూహాలు, ఓటర్లతో అనుసంధానం, యువతను పార్టీలోకి ఆకర్షించడం వంటి అంశాలపై చర్చ జరిగినట్లు తెలిపారు. స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని వజ్జ బాబూరావు పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతం, కార్యకర్తల చైతన్యం, ఎన్నికల సన్నద్ధత లక్ష్యంగా నిర్వహించిన ఈ సమావేశం స్థానిక టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి గాలి



కృష్ణారావు, పట్టణ టీడీపీ అధ్యక్ష, కార్యదర్శులు బడ్డ నాగరాజు, సప్ప నవీన్, ఏఎంసీ చైర్మన్ మల్లా శ్రీనివాసరావు, పట్టణ నాయకులు చిన్ని, కొవ్వూరు సురేష్, జోగ మల్లి, పట్ట మల్లేష్, కుమ్మరి శివాజీ, గురిటి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థి ప్రతిభకు సత్కారం



**కంచిలి, జూన్ 3(వార్త):** కంచిలికి చెందిన పేద కుటుంబంలో జన్మించిన విద్యార్థి ఇప్పిలి రాహుల్ చదువుకు పేదరికం అడ్డు కాదని నిరూపించాడు. పదో తరగతి వరకు కంచిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకొని అనంతరం ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి అనంతరం బీటెక్లో అత్యున్నత ప్రమాణాలు గల ఐఐటి క్యాంపస్ లో చేరాలన్న దృఢ సంకల్పంతో చదివి తన లక్ష్యాన్ని నెరవేర్చాడు. ఇటీవల విడుదలైన జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో ఈ డబ్ల్యూ ఎస్ విభాగంలో రాహుల్ కు 1307 ఆల్ ఇండియా ర్యాంకు రావడంతో ఇంచుమించుగా మంచి ఐఐటి క్యాంపస్ లో సీట్ లభిస్తుందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాహుల్ కృషి పట్టుదలకు ప్రతి ఒక్కరూ అభినందిస్తూ బుధవారం వారి నివాసం ఉంటున్న బీపీ కాలనీ ప్రజలు అలాగే జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు వేరువేరుగా రాహుల్ కు దుస్సాలువలు కప్పి ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో మంచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అందరూ ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ పెద్ద కొత్తకోట శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వెన్నుపోటు నిరసన ర్యాలీ విజయవంతం చేయాలి

## -వైఎస్సార్ సీపీ నాయకుడు గుసిరి వెంకటరావు పిలుపు



**మందస, జూన్ 3(వార్త):** రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిర్వహించే వెన్నుపోటు నిరసన ర్యాలీ విజయవంతం చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మూలిపాడు మాజీ సర్పంచ్ గుసిరి వెంకటరావు పిలుపునిచ్చారు. మందస పట్టణంలోని బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు ఈ నెల 4న మందస మండల కేంద్రంలో వెన్నుపోటు నిరసన ర్యాలీ జరుగు తుందన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ఎన్నికల హామీలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలకు మోసం చేసింద న్నారు. ఈ సందర్భంగా మందస మండల కేంద్రంలో జూన్ 4న తేదీన ఉదయం 10గంటలకు మాజీమంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సారథ్యంలో వెన్నుపోటు నిరసన ర్యాలీ నిర్వహించ డం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మందస మండల, పట్టణ పార్టీ నాయకులు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు, మాజీ సర్పంచ్ లు, ఎమ్పీటీసిలు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# విపత్కర పరిస్థితుల్లో 'శక్తి యాప్' రక్షణ కవచం

## -ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి
## - కాశీబుగ్గ ఎస్ఐ ఆర్.నరసింహమూర్తి




**పలాస, జూన్ 3(వార్త):** విపత్కర పరిస్థితుల్లో తక్షణ పోలీసు సహాయం పొందాలంటే ప్రతి ఒక్కరి స్మార్ట్ మొబైల్‌లో 'శక్తి యాప్' తప్పనిసరిగా ఉండాలని కాశీబుగ్గ ఎస్ ఐ ఆర్ నరసింహమూర్తి అన్నారు. బుధవారం రామకృష్ణాపురం గ్రామాన్ని కాశీబుగ్గ పోలీసులు సమర్పించారు. ఈ సందర్భంగా కాశీబుగ్గ ఎస్ఐ మాట్లాడుతూ మహిళలు, వృద్ధులు, సాధారణ ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ ద్వారా వెంటనే పోలీసులను సంప్రదించవచ్చని వివరించారు. యాప్‌లో ఉన్న అత్యవసర అలర్ట్ వ్యవస్థ ద్వారా తక్షణ సహాయం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఇటీవలి కాలంలో పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, లింకులు, ఓటీపీలు, బ్యాంకు వివరాలను ఎవరికీ తెలియజేయవద్దని సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా మోసాల నుంచి రక్షణ పొందవచ్చని చెప్పారు. చట్టాలపై ప్రజలకు కనీస అవగాహన ఉండాలని, ఏదైనా అనుమానాస్పద ఘటన ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల్లో భద్రతా అవగాహన పెంచేందుకు ఇటువంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాశీబుగ్గ పోలీసులు సిబ్బంది, రామకృష్ణాపురం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

**నరసన్నపేట, జూన్ 3 (వార్త):** నరసన్నపేట నియోజకవర్గ పరిధిలో నీటి వినియోగదారుల సంఘాలకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడును కోరారు. బుధవారం అమరావతి సచివాలయంలోని మంత్రి ఛాంబర్‌లో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడును మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గంలోని సాగునీటి రంగానికి సంబంధించిన పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా నీటి వినియోగదారుల సంఘాల ద్వారా పూర్తయిన ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ (ఓ అండ్ ఎం) పనులకు సంబంధించిన బిల్లులు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. బిల్లుల చెల్లింపుల్లో జాప్యం కారణంగా నీటి వినియోగదారుల సంఘాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఎమ్మెల్యే వివరించారు. ఈ పరిస్థితుల వల్ల కాల్వల మరమ్మతు పనులు ప్రభావితమవుతున్నాయని, రాబోయే సాగు సీజన్‌లో రైతులకు ఇబ్బందులు తలెత్తే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు సాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ఉండాలంటే కాల్వల నిర్వహణ పనులు సకాలంలో పూర్తి కావాల్సిన అవసరం ఉందని, అందుకు పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని మంత్రి గారిని ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యే వినతిపై సానుకూలంగా స్పందించిన మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పెండింగ్ బిల్లుల విడుదలకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిసింది. రైతులకు సాగునీటి సరఫరా విషయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులను సూచించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బగ్గు అర్చన కూడా పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## కరెంట్ స్తంభం పై నుంచి పడి మున్సిపల్ కార్మికుడికి తీవ్ర గాయాలు

**పలాస, జూన్ 3(వార్త):** పలాసలో మున్సిపల్ అవుట్‌సోర్సింగ్ కార్మికుడు ప్రమాదానికి గురయ్యాడు. రాజమ్మ కాలనీకి చెందిన నెయ్యిల గణపతి విద్యుత్ స్తంభంపై మరమ్మతులు చేస్తుండగా సమీపంలో పిడుగు శబ్దం వినిపించడంతో ఉలిక్కి పడి కిందప డ్డాడు. ఈ ఘటనలో ఆయనకు తీవ్ర గాయాలు కాగా, తోటి కార్మికులు వెంటనే పలాస ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం టెక్కలి జిల్లా ఆస్పత్రికి రిఫర్ చేశారు. ఘటనపై కాశీబుగ్గ పోలీసులు కేసు నమోదు చేశారు.



## ప్రజలకు కూటమి ప్రభుత్వం తీరని వంచన



**నరసన్నపేట, జూన్ 3 (వార్త):** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తీరని వంచన చేసిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ విమర్శించారు. బుధవారం నరసన్నపేటలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన 'వెన్నుపోటుకు రెండేళ్లు' అనే పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చిన ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రంలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రభుత్వం వాటిని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, సామాన్య ప్రజలు తీవ్ర నిరాశలో ఉన్నారని పేర్కొన్నారు. ప్రజల ఆశలను వమ్ము చేసిన ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ నెల 12వ తేదీ వరకు మండలాలు, నియోజకవర్గ స్థాయిలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని, ప్రభుత్వం చేసిన వైఫల్యాలను ప్రజలకు వివరించనున్నట్లు చెప్పారు. ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా పార్టీ శ్రేణులు ఉద్యమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రజల ప్రయోజనాల కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 'బడి పిలుస్తోంది'పై అవగాహన ర్యాలీ



**జలుమూరు, జూన్ 3 (వార్త):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలను పెంపొందించేందుకు నిర్వహిస్తున్న 'బడి పిలుస్తోంది' కార్యక్రమంలో భాగంగా జలుమూరు మండలం కరవంజ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయుడు ఆనందరావు తెలిపారు. గ్రామంలో నిర్వహించిన ఈ ర్యాలీలో మాజీ సర్పంచ్ నేతాజీ, అప్పలనాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విద్య ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి చిన్నారిని పాఠశాలలో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని గ్రామస్తులకు వివరించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం ఆనందరావు మాట్లాడుతూ, ఇప్పటివరకు పాఠశాలలో ఆరవ తరగతిలో 25 మంది విద్యార్థులు చేరారని తెలిపారు. బుధవారం మరో నలుగురు విద్యార్థులు కొత్తగా అడ్మిషన్లు పొందినట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో మరిన్ని చేరికలు నమోదు కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన బోధన, పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, యూనిఫామ్‌లు తదితర సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని ఉపాధ్యాయులు వివరించారు. ప్రతి గ్రామస్తుడు విద్యాభివృద్ధికి తోడ్పడాలని, పిల్లలను తప్పనిసరిగా పాఠశాలకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ అభివృద్ధిని ఇంటింటికీ తీసుకెళ్తాం



**నరసన్నపేట, జూన్ 3 (వార్త):** కూటమి ప్రభుత్వం గత రెండేళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు క్లస్టర్ ఇన్‌చార్జ్, మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు తెలిపారు. బుధవారం నరసన్నపేటలో ఆయన మాట్లాడుతూ, పార్టీ అధినేత పిలుపు మేరకు ఈ నెల 25వ తేదీ నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు నియోజకవర్గ వ్యాప్తంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించే కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, గ్రామీణాభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పన, రైతు సంక్షేమం, మహిళా సాధికారత వంటి అంశాలను ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను కూడా తెలుసుకుని వాటిని పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లేలా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మందస పోస్టాఫీసులో సామాజిక సేవలు

**మందస, జూన్ 3(వార్త):** మందస పోస్టాఫీసులో సామాజిక సేవలు అందిస్తున్నట్టు పోస్ట్ మాస్టర్ దాసరి భాస్కరరావు చెప్పారు. కౌన్సిలింగ్ కమ్యూనిటీస్, ప్రమోటింగ్ ఫైనాన్సియల్ ఇన్ క్లుసిన్, అప్ లోడింగ్ ఎ లీగసీ ఆఫ్ ట్రస్ట్ కింద సామాజిక సేవ కింద ప్రారంభించామన్నారు. దీనిలో భాగంగా పోస్టాఫీసుకు వచ్చేవారికి మజ్జిగ, మంచినీరు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పోస్టాఫీస్ సిబ్బంది ఉమాశంకర్, సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా పాల పోలమ్మ జాతర

**పలాస, జూన్ 3 (వార్త):** పలాస మండలంలో బుధవారం జరిగిన పాల పోలమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలో పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం మాజీ చైర్మన్, వైఎస్ఆర్‌సీపీ సీనియర్ నేత బల్ల గిరిబాబు పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించారు. వీరభద్రపురం మాజీ సర్పంచ్ తలగాపు కృష్ణమూర్తి బెహరా ఆహ్వానం మేరకు జాతరకు విచ్చేసిన గిరిబాబుకు గ్రామస్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో బల్ల గిరిబాబు గ్రామ దేవత విశిష్టతపై ప్రసంగించారు. "గ్రామ దేవత అంటే గ్రామ ప్రజలను కంటికి రెప్పలా కాపాడే స్థానిక దేవత. ఊరి పొలిమేరలో కొలువై ఉండి, అంటువ్యాధులు, కరవు కాటకాలు, దుష్టశక్తులు గ్రామానికి సోకకుండా రక్షణ వలయంగా నిలుస్తుంది. అందుకే ప్రతి గ్రామంలోనూ ప్రత్యేక జాతరలు నిర్వహించి, పూజలు, నైవేద్యాలు సమర్పించి ఈ దేవతను భక్తిశ్రద్ధలతో కొలుచుకుంటాం" అని ఆయన అన్నారు. గ్రామ దేవత ప్రాముఖ్యతను నాలుగు అంశాల ద్వారా గిరిబాబు వివరించారు. గ్రామ రక్షణ, క్షేత్రపాలకురాలిగా పూర్వకాలం నుండి గ్రామ సరిహద్దులను, పొలిమేరలను కాపాడే శక్తిగా గ్రామదేవతలను పూజిస్తున్నామని తెలిపారు. వ్యాధుల నివారణ విషయంలో ప్రాణాంతకమైన అమ్మవారు, పోచమ్మ, ఎల్లమ్మ వంటి దేవతలు ప్రజలకు ఎలాంటి రోగాలు రాకుండా ఆరోగ్య ప్రదాతలుగా భావించబడతారని అన్నారు. మశూచి, కలరా లాంటి అంటువ్యాధుల సమయంలో అమ్మవారిని శాంతింపజేసే ఆచారం వెనుక ఆరోగ్య సూత్రం ఉందని వివరించారు. సామాజిక సమైక్యత కోసం కుల, మత భేదాలు లేకుండా గ్రామస్తులందరూ ఏకమై జాతరలు, ఉత్సవాలను జరుపుకుంటారని, అమ్మవారి గుడి గడప దాటితే అందరం బిడ్డలమేనని, ఇది గ్రామంలోని ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. సంస్కృతి పరిరక్షణలో భాగంగా జానపద సంస్కృతి, ఆచార వ్యవహారాలకు గ్రామ దేవతలే ప్రతీక అని, పశుసంపదను, పంటలను సమృద్ధిగా ఇవ్వాలని వేడుకోవడం ఈ జాతరల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. తప్పెట్లు, కోలాటం, గరగ నృత్యం లాంటి కళలు ఈ జాతరల వల్లే బతికున్నాయని అన్నారు. "గ్రామదేవతను కొలవడం మూఢనమ్మకం కాదు. అది మన జీవన విధానం. మన తాతలు నాటిన వేపచెట్టు నీడ, మన అవ్వలు పాడిన లాలిపాట డబ్బుతో కొనలేని సంపద. దీన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత" అని గిరిబాబు పిలుపునిచ్చారు.



ల్లఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నేత, మాజీ ఎంపీటీసీ గొర్ల వేణు, వైఎస్ఆర్‌సీపీ సీనియర్ నేత మరడ భాస్కర రెడ్డి, పాలవలస లక్ష్మణరావు, బిరగట్ల ప్రసాద్, వీరభద్రపురం మాజీ సర్పంచ్ తలగాపు కృష్ణమూర్తి బెహరా, అఖిల గాండ్ల, తెలుకల సంక్షేమ సంఘం అధ్యక్షులు దాసరి జ్ఞానమూర్తి, తలగాపు కామేశ్వరరావు, తలగాపు కుమారస్వామి, తలగాపు ప్రసాద్, సంజీవి తులసీపతి, జోగారావు, బాబురావు తదితరులతోపాటు గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతర సందర్భంగా అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా జరిగాయి.

# అసంపూర్తిగా బొంతు ఎత్తిపోతల పథకం

**- ఎనిమిదేళ్లుగా సాగుతున్న నిర్మాణ పనులపై రైతుల ఆందోళన**

**- 11,700 ఎకరాలకు సాగునీరు అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**



**సారవకోట, జూన్ 3(వార్త):** సారవకోట మండలంలో ఎనిమిదేళ్లుగా అసంపూర్తిగా ఉన్న బొంతు ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులు పూర్తికాకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 2018లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్టు ఇప్పటికీ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాకపోవడం పట్ల రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ ఎత్తిపోతల పథకం ద్వారా మండలంలోని 66 గ్రామాలకు చెందిన సుమారు 11,700 ఎకరాల వ్యవసాయ భూములకు సాగునీరు అందించాల్సి ఉంది. ప్రాజెక్టు పూర్తయితే పంటల సాగు విస్తీర్ణం పెరగడంతో పాటు రైతులకు ఆర్థికంగా ఎంతో మేలు జరుగుతుందని భావించినప్పటికీ, పనులు నత్తనడకన సాగుతున్నాయని రైతులు చెబుతున్నారు. ప్రతి ఏడాది వర్షాలపై ఆధారపడాల్సి వస్తోందని, సరైన సాగునీటి సౌకర్యం లేక పంటల ఉత్పత్తి తగ్గిపోతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాదైనా ప్రాజెక్టు పూర్తై సాగునీరు అందుతుందా లేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ప్రాజెక్టు పనుల్లో జాప్యానికి కారణాలు ఏవైనా కావొచ్చు కానీ రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించాలని వారు కోరుతున్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేసి సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. వ్యవసాయమే ప్రధాన ఆధారంగా జీవిస్తున్న ప్రాంత రైతులకు ఈ ప్రాజెక్టు ఎంతో కీలకమని, ఆలస్యం కొనసాగితే రైతులు మరింత నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# మంత్రి అచ్చెన్నాయుడిని కలిసిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

**-నరసన్నపేట నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై సుదీర్ఘ చర్చ**

**- పెండింగ్ పనుల పూర్తి కోసం చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ**

**నరసన్నపేట, జూన్ 3 (వార్త):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ, సహకార, పశుసంవర్ధక మరియు మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ను నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బగ్గు అర్చన విజయవాడలోని మంత్రి అధికారిక క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నరసన్నపేట నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక అంశాలు, ప్రజా సమస్యలు, ప్రాంతీయ అభివృద్ధి కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా నియోజకవర్గంలో వివిధ దశల్లో నిలిచిపోయిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన నరసన్నపేటలో సాగునీటి సౌకర్యాల మెరుగుదల అత్యంత కీలకమని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి వివరించారు. పెండింగ్‌లో ఉన్న కాలువల ఆధునికీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేస్తే రైతులకు గణనీయమైన మేలు జరుగుతుందని తెలిపారు. సాగునీటి సరఫరా మెరుగుపడడం ద్వారా వ్యవసాయ ఉత్పాదకత పెరిగి రైతుల ఆర్థిక పరిస్థితి బలపడుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు వినతులను పరిశీలించిన మంత్రి అచ్చెన్నాయుడు సానుకూలంగా స్పందించారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు. నరసన్నపేట నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేసేందుకు సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ భేటీతో నియోజకవర్గ అభివృద్ధి పనులకు మరింత ఊతం లభిస్తుందని పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిప్రాయపడ్డారు.



# సారవకోటలో ప్రతి ఇంటికి 20 లీటర్ల వాటర్ క్యాన్ పంపిణీ

**- స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో తేజ్‌కుమార్ సేవా కార్యక్రమం**

**- సొంత నిధులతో ఆర్.ఓ వాటర్ ప్లాంట్**

**నరసన్నపేట, జూన్ 3 (వార్త):** సారవకోట గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలనే ఉద్దేశంతో సారవకోట మండల తెలుగుదేశం పార్టీ రథసారథి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ కమిటీ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్ ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలోని ప్రతి ఇంటికి 20 లీటర్ల వాటర్ క్యాన్‌లను పంపిణీ చేశారు. ఇటీవల తన తల్లి స్వర్గీయ ధర్మాన ఉమావతమ్మ జ్ఞాపకార్థం సారవకోటలో ఆర్.ఓ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసిన ధర్మాన తేజ్‌కుమార్, ఆ ప్లాంట్ ద్వారా వచ్చే మినరల్ వాటర్‌ను గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని ఆకాంక్షించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా శుద్ధి చేసిన త్రాగునీరు అందుబాటులో ఉండాలని భావించి సొంత నిధులు వెచ్చించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుతం వేసవి కాలంలో స్వచ్ఛమైన తాగునీటి అవసరం అధికంగా ఉంటోందని, గ్రామ ప్రజలందరికీ ఆరోగ్యకరమైన నీరు అందించడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. గ్రామ ప్రజలు కూడా ఈ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సారవకోట మాజీ ఎంపీటీసీ కోన వెంకటేష్, సారవకోట ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ సురవరపు తిరుపతిరావు, మండల తెలుగు యువత అధ్యక్షుడు పిళ్ళా నందకిషోర్, టిడిపి యువ నాయకుడు దువ్వారి జయరాం, కిడిమి గ్రామ పంచాయతీ సర్పంచ్ రొక్కం చిరంజీవి (దాస్), కేలవలస సర్పంచ్ చిన్నాల సింహాచలం, చీడి రత్నాకర్, బలగ మురళి, ఇచ్ఛాపురం సోమేశ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే సారవకోట గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546